HETERO

Inspiring Human Belief
in a Healthier World

# ఆరోగ్య, భద్రత మరియు పర్యావరణ విధానం

హెటిరో సంస్థ ఫార్మా ఉత్పత్తులను తయారుచేసి, అంతర్జాతీయ మార్కెట్లో అందుబాటులో తీసుకువస్తుంది ఈ క్రమంలో పని చేసే ప్రతి వ్యక్తి యొక్క ఆరోగ్య, భద్రతలపైన అత్యంత జాగ్రత్తలు వహించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు హెటిరో దోహదపడుతుంది. ఈ నిబద్ధతలకు కట్టుబడి ఉండుటకు, ఈ దిగువ సూత్రములను మేము క్రమం తప్పకుండా పాటిస్తాము.

- ఫార్మా రంగానికి సంబంధించినటువంటి ఆరోగ్య, భద్రత మరియు పర్యావరణ చట్టాలను, నియమ, నిబంధనలను మరియు ఇతర వర్తించే నియమ నిబంధనలను తప్పకుండా అనుసరించుట.
- పునరుత్పాదక శక్తిని వినియోగించుట ద్వారా మరియు వాతావరణ మార్పు తీవ్రతను తగ్గించే సాంకేతిక మార్గముల ద్వారా కాలుష్యాన్ని నిర్మూలించి, జీవవైవిధ్యమును మరియు సహజ పర్యావరణ వ్యవస్థను పరిరక్షించుట.
- నిరంతర పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం, పునర్వినియోగం, పునరుత్పత్తి మొదలైన పద్దతులను పాటించడం ద్వారా వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవడం.
- సంస్థ చేస్తున్న ప్రతి పనిలో ఆరోగ్య, భద్రత ఆపదలను ముందస్తుగా గ్రహించి, వాటిని నియంత్రించుటకు కృషి చేయుట.
- ప్రమాదాలు మరియు అవకాశాలను నిరంతర విశ్లేషణ ద్వారా, లక్ష్య నిర్దారణలతో పని విధానాలను అభివృద్ధి పరుచుకొంటూ, సంస్థ కార్యకలాపాల నుంచి ప్రమాదాలను మరియు పర్యావరణ దుష్ప్రభావాన్ని తగ్గించడం.
- పని చేసే ప్రదేశంలో ప్రతి ఒక్కరికి సురక్షిత వాతావరణ పరిస్థితులను మరియు తగిన మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా పని సంబంధిత అనారోగ్యాలు మరియు గాయాలను నివారించుట .
- శిక్షణ మరియు గుర్తింపు ద్వారా సంస్థలో ప్రతి ఒక్కరికీ ఆరోగ్య, భద్రత మరియు పర్యావరణ అంశాల పైన తగిన అవగాహన కల్పించడం.
- సంస్థ ఉద్యోగుల మరియు భాగస్వామ్యుల ప్రమేయంతో పని విధానాలను మెరుగుపర్చుకుంటూ పరిశుభ్రమైన పర్యావరణము, భద్రత మరియు ఆరోగ్యవంతమైన పని ప్రదేశాలను కల్పించుట.

సంస్థ కార్యకలాపాలలో ఎల్లప్పుడూ ఆరోగ్య, భద్రత మరియు పర్యావరణ పరిరక్షణకి అంకితం అవుతాము ఈ లక్ష్యసాధనలో వినియోగదారుల, వ్యాపార భాగస్వాముల మరియు సమాజం యొక్క దీర్ఘకాలిక నమ్మకాన్ని సాధించుటకు ఉద్యోగులు సదా కృషి చేస్తారని నమ్ముతున్నాము.

డా॥ వంశీ కృష్ణ బండి
మేనేజింగ్ డైరెక్టర్
హెటిరో లాబ్స్ లిమిటెడ్

1 September, 2022